డా॥ ఈడుపుగంటి పద్మజారాణి
ఎమ్మెస్సీ (మాథ్స్), ఎం.బిఇడి, ఎం.ఏ (తెలుగు), ఎం.ఏ (సంస్కృతం) ఎం.ఏ (ఆస్ట్రాలజీ - గోల్డ్‌మెడలిస్ట్), పీ.జీ. డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ వాస్తు, ఎం.సి.వై.టి (యోగా), పీ.జీ. డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, బీ.ఎల్.
జ్యోతిష్య వాస్తు పండితురాలు
శివం రోడ్, హైదరాబాద్. ఫోన్- 8143383814
www.padmajaastro.com



# భవిత

# గ్రహమైత్రీ విశ్లేషణ
# గ్రహారాజ్యం

(గతవారం తరువాయి)

**చంద్రుడు...**

ఇతడు సున్నితమైనవాడు. రవి, బుధులు ఇతనికి మిత్రులు. సున్నితమైనవాడు కనుక చంద్రునికి శత్రువులు ఉండరు. కుజ, గురు, శుక్ర, శని గ్రహాలు ఇతనికి సమానులు.

సాటి రాజు కనుక చంద్రునికి రవి మిత్రుడవ్వడం సహజం. బుధుడు వ్యాపారస్తుడు. అతని మోసం బహిర్వ్యక్తం కాదు. అతని మూలంగా రాజ్యానికి సంపద లభిస్తున్నది. ఆ కారణం చేత బుధుడు మిత్రుడైనాడు. కుజ, గురు, శుక్ర, శని గ్రహాలలో తారతమ్యాలను, మంచి చెడులను గ్రహించగల నేర్పు ఇతనికి లేదు. అందువల్ల వారందరు ఇతని దృష్టిలో సమానులే.

బుధుని విషయంలో మరికొంత విశేషం కూడా ఉన్నది. చంద్రుడు బుధుని మైత్రి చేత ఆయనకు సహకరిస్తాడు. కాని, అన్నివేళలా అటువంటి అవకాశం రాదు. అందువల్ల బుధుడు అన్ని వేళలా సహకరించటంలేదనే భావనతో చంద్రునిపై విరోధాన్ని కలిగివుంటాడు. మరొక విషయం ఏమిటంటే... చంద్రుడు బుధునికి తండ్రి. కొడుకు ఎటువంటివాడైనా... అతనిపట్ల తండ్రికి ప్రేమ ఉంటుంది. కాని, బుధుడు చంద్రునికి అక్రమ సంతానం కాబట్టి తండ్రి అక్రమత లోకానికి అతన్ని లోకువ చేసింది. ఆ కారణం చేత తండ్రిపై విరోధించాడు (ఈ అంశానికి సంబంధించిన పూర్తి వివరణ 'తారాశశాంకం - జ్యోతిషార్థం' అనే వ్యాసంలో మనకు గోచరిస్తుంది).

**కుజుడు...**

ఇతడు సేనాపతి కనుక ప్రభువులైన రవి, చంద్రులు ఇతడికి మిత్రులే. వ్యాపారంలో పట్టుబడకుండా మోసం చేసే బుధుడు ఇతనికి శత్రువు. శని కూడా మోసగించే స్వభావం కలవాడైనా... సేవకుడు చేసే మోసం కంటే వ్యాపారస్తుడు చేసే మోసం ఎక్కువ అనే భావం... సేవకుడైనా, మోసగాడైనా సాటి ఉద్యోగి కాబట్టి శని ఇతనికి శత్రువు కాలేదు. సత్స్వభావం లేనందువల్ల మిత్రుడు కూడా కాలేదు. ఇక సమానుడైన శుక్రుడు స్వార్థబుద్ధి గల వాడైనా... మంత్రి కాబట్టి తన కంటే ఎక్కువ అధికారం కలవాడు. అందువల్ల శత్రువు కాలేదు. శుక్రుడు స్వార్థబుద్ధి గలవాడు కాబట్టి న్యాయబద్ధుడైన కుజునికి మిత్రుడు కాలేదు. సమానమైనవాడుగానే ఉన్నాడు.

**బుధుడు...**

ఇతడు తన పనులు నెరవేర్చుకునే వ్యాపారి. అటువంటి వానికి న్యాయబద్ధుడైన రాజుతో విరోధం ఉండకూడదు. స్నేహమే ఉండాలి. అంటే వ్యాపారి రాజుతో మైత్రి ప్రదర్శించిన ప్పటికీ... న్యాయబద్ధుడైన ప్రభువు వ్యాపారి పట్ల మైత్రిని చూపరాదని గుర్తించాలి. కనుక బుధుడికి రవి మిత్రుడు. రవికి బుధుడు సమానుడు.

చంద్రుడు సున్నితమైన రాజు. రాజు మెత్తని వాడైనప్పుడు వ్యాపారి (బుధుడు) తన స్వలాభం కోసం ఆ మెత్తని రాజు (చంద్రుడు) ను వినియోగించుకుంటాడు.

| గ్రహము | మిత్రులు | శత్రువులు | సములు |
|---|---|---|---|
| రవికి | చంద్ర, కుజ, గురులు, | శని, శుక్రులు | బుధుడు |
| చంద్రునకు | రవి, బుధులు | లేరు | కుజ, గురు, శుక్ర, శనులు |
| కుజునకు | రవి, చంద్ర, గురులు | బుధుడు | శుక్ర, శనులు |
| బుధునకు | రవి, శుక్రులు | చంద్రుడు | కుజ, గురు, శనులు |
| గురునకు | రవి, చంద్ర, కుజులు | బుధ, శుక్రులు | శని |
| శుక్రునకు | బుధ, శనులు | రవి,చంద్రులు | కుజ, గురులు |
| శనికి | బుధ, శుక్రులు | రవి, చంద్ర, కుజులు | గురుడు |
| రాహువునకు | శుక్ర, శనులు | రవి, చంద్ర, కుజులు | బుధ, గురులు |
| కేతువునకు | రవి, చంద్ర, కుజులు | శుక్ర, శనులు | బుధ, గురులు |

కానీ, అన్ని వేళల్లో అట్లా వినియోగించుకోవడానికి మెత్తనివాడైనా... రాజుగా అతనికి కొన్ని సమస్యలు ఎదురవుతాయి (ఆ సమస్యలు బుధుని దృష్టిలో సమస్యలు కావు). కావున అన్ని వేళల్లో అతడు (చంద్రుడు) అంగీకరించలేడు. వ్యాపారస్తునికి ఒకసారి ఉపకరించి, మరొకసారి ఉపకరించకపోవటం వల్ల వ్యా పారికి మెత్తని రాజు (చంద్రుడు) విరోధి అవుతున్నాడు. మరో కోణంలో మెత్తని తండ్రి చంద్రుడు. స్వార్థబుద్ధి గల కొడుకు బుధుడు. తండ్రికి... కొడుకు ఎటువంటి వాడైనప్పటికీ మిత్రుడే. కొడుక్కి మాత్రం తండ్రి శత్రువు అవుతాడు. ఇంకో కోణంలో చూసినట్లయితే.. బుధుడు తార వల్ల చంద్రునికి కలిగిన అక్రమ సంతా నం. అక్రమ సంతానం అయినా... బుధుడు తండ్రికి ప్రీతిపాత్రుడే. తండ్రి యొక్క చంచల ప్రవర్తన కుమారినికి అప్రతిష్టాహేతువు.

(ఇంకావుంది)

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

**పేరు** : ..............................
**పుట్టిన తేదీ** : ..............................
**పుట్టిన సమయం** : ........................
**పుట్టిన వూరు (మండలం)** : .............
**ప్రశ్న** : ..............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'భవిత'
'సూర్య' ఆదివారం
సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5,
జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,
ఫ్యాక్స్: 040 2360 0024
sunday@suryaa.com